

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 5 ఫిబ్రవరి 2025

## మెడికల్ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ





మెదక్ మెదక్ న్యూస్ ప్రతినిధి: మెదక్ , పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థుల తో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ, హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్. రవీంద్ర కుమార్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఏవిదమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. జయ , సూపరిండెంట్ శివదయాళ్ విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.



## ధరణి, మీ సేవలో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- హెచ్ఎండిఏ పరిధిలో 675 చెరువుల మ్యాపులు సిద్ధం చేయాలి.
- ఫిర్యాదులు రాకుండా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి.






మిగతా 8లో

## ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగుపరచాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## బాలురు లక్ష్యాలను చేరుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రతీ విద్యార్థి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానం లో స్థిరపడాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలో వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై మెనూ పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున సబ్జెక్టుల వారీగా బోధన సామర్థ్యాలను మెరుగుపరచుకొని ఉత్తీర్ణత సాధించాలని ఇటు చదువులు చెప్పిన గురువులకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల వసతి గృహ వార్డెన్, సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు



మిగతా 8లో

# గ్రామ పంచాయతీ ఎన్నికల సమీక్షా సమావేశం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవితో కలిసి రాజకీయం పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 28 సెప్టెంబర్ 2024 నాడు రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా వార్డు వైస్ ఓటర్ జాబితాను విడుదల చేయడం జరిగిందని అన్నారు. కొన్ని కారణాల వలన రాష్ట్ర వ్యాప్తంగా 64 గ్రామపంచాయతీ ఓటరు జాబితాను ప్రచురణ చేయలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెండింగ్ లో ఉన్న జిల్లాలోని 17 గ్రామపంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను తయారుచేసి ఈనెల 3 న గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని, ఈ నెల 4 న జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో, నేడు జిల్లాలో పెండింగ్ లో ఉన్న సిద్దిపేట రూరల్(15 జీపిలు)కొండపాక(1 జీపి )మరియు అక్కన్నపేట (1జీపి) మండలాల్లో మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి 17 గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాను అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 5 వరకు ఆబ్జెక్షన్స్ స్వీకరించి జిల్లా పంచాయతీ కార్యాలయం ద్వారా ఈ నెల 6 నాడు పరిష్కరించి ఈ నెల 7 న తుది ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా అభ్యంతరాలను తెలపాలని రాజకీయ పార్టీలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ అత్తు ఇమామ్, గయసుద్దీన్, టిఆర్ఎస్ పార్టీ మోహన్లాల్, మధుసూదన్ రెడ్డి, బీఎస్పీ బాబు, యాదగిరి, ఉమేష్ రాజు, ఏఏపి పున్నం రెడ్డి, వైఎస్ఆర్సిపి జగదీష్, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేహద్దులు రికార్డ్ ప్రకారం గుర్తించి రైతులకు న్యాయం చేయండి

**● లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారు కుంటలు నాళాలు కబ్జా చేశారు ● రైతులపై బైండోవర్ కేసులు పెట్టించారు. ● నోటీసులు ఇవ్వకుండానే సరిహద్దులు వాళ్లే నిర్ణయించుకున్నారు. ● సర్వే అధికారులు రికార్డు ప్రకారం సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలి : రైతు కృష్ణారెడ్డి**





కొండాపూర్ మేజర్ న్యూస్:– కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ రెవెన్యూ శివార్ సర్వే నంబర్లు 95. 108. 122. 123. 125 సర్వే నంబర్లలో లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారు రైతులకు ఎలాంటి నోటీసులు ఇప్పించకుండా గతంలో అక్రమంగా సర్వే చేయించి హద్దులు నిర్ణయించుకున్నారు. 101. 102. 104.105.106.122.123.125. ఈ సర్వే నంబర్లలో లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారు సుమారు 22 ఎకరాల భూమి కొనుగోలు చేశారని ఈ సర్వే నంబర్లలో రైతులకు సుమారు 80 ఎకరాల భూమి కలదు. ఒక సర్వే నెంబర్లు భూమి పార్టిషన్ చేయాలంటే అందులోని రైతులక అంగీకారం తీసుకొని పార్టిషన్ చేయాలి కానీ దానికి విరుద్ధంగా లైఫ్ స్టైల్ ప్రాజెక్టు ప్రతినిధులు వివాదాలు సృష్టించి నక్ష బాటను. వరద కాలువలను కబ్జా చేసి అక్రమంగా మట్టిని తరలించి రైతులను ఇబ్బందులకు గురి చేశారు. ఈ విషయమై జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. సర్వే నంబర్లు 105.108.122.123.125. ఈ సర్వే నంబర్లలో పోసానిపల్లి కృష్ణారెడ్డి మరియు ఇతర రైతులకు భూములు కలవు సర్వే సరిగ్గా నిర్వహించలేదని ఆధారాలతో సహా అధికారులకు విన్నవించిన సర్వే నిర్వహించకపోవడంతో 20-10-2 023 నా సర్వే రద్దు చేయాలని హైకోర్టుకు వెళ్లడం జరిగిందని కృష్ణారెడ్డి తెలిపారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం 16-1-2025 నా సర్వే నిర్వహించి తిరిగి 3-2-2025 నాడు సర్వే నిర్వహించారు. అధికారులు రికార్డుల ప్రకారం సర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని. సర్వే నెంబర్ 102 నుండి 125 వరకు మొత్తం భూమి సుమారుగా 107 ఎకరాలు ఈ సర్వే నంబర్లలో లైఫ్ స్టైల్ ప్రాజెక్టు ప్రతినిధులకు ( 22.14 ) ఎకరాల భూమి మాత్రమే ఉన్నది మా కుటుంబ సభ్యులకు మరియు ఇతర రైతులకు కలిపి సుమారు 66 ఎకరాల భూమి ఈ సర్వే నంబర్లో ఉంది రైతులకు ఎవరికీ నోటీసులు ఇవ్వకుండానే గతంలో లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారు సర్వే చేయించుకుని గతంలో పనిచేసిన రెవెన్యూ. పోలీస్ అధికారుల. అండదండలతో రైతులపై బైండోవర్ కేసులు పెట్టించి మా భూముల్లోకి మమ్మల్ని పోకుండా చేశారని రైతు కృష్ణారెడ్డి తెలిపారు. హైకోర్టు తీర్పు ప్రకారం రికార్డుల ప్రకారం సమగ్ర సర్వే నిర్వహించి మా భూములకు హద్దులు ఏర్పాటు చేసి బాధిత రైతులందరికీ న్యాయం చేయాలని సంబంధిత శాఖ అధికారులను కోరుకుంటున్నా మనీ కృష్ణారెడ్డి తెలిపారు .

# ప్రభుత్వ భూమిపై కన్ను

**- మళ్ళీ కొనసాగుతున్న విక్రయాలు**
**- 4 వేల కోట్ల ప్రభుత్వ భూమికి ఏసరు**
**- ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం : తహసిల్దార్ రాధా**
**భూమి చుట్టూ జెసిబి తో ట్రెంచ్ వేసిన మళ్ళీ యదావిధిగా కొనసాగుతున్న పనులు శని,ఆదివరాల్లో విక్రయాల జోర్**



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండల పరిధిలోని బొమ్మను కుంట గ్రామ శివారులోని సర్వేనెంబర్ 30/2 ప్రభుత్వ భూముల్లో కొంతమంది బడా బాబులు, కబ్జాలు చేసి 60 గజాల ప్లాట్లు నిర్మించి అమాయకులకు కట్టు పెడుతున్న వైనం, పటాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వ భూములపై కన్నేసిన బడా నాయకులు, కోర్టు పరిధిలో ఉన్న సర్వే నంబర్ 30/2 భూములను టార్గెట్ చేస్తూ రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతూ అమాయకులకు అమ్ముతున్న వైనం, మెడికల్ డివైస్ పార్కు- కు - అనుకొని ఉన్న సర్వే నంబర్ 30/2 భూమి 625 ఎకరాల -ఇనాం భూములు ఉన్నాయి, కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి చెందిన రైతులు 256 ఎకరాలు సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రైతులందరికీ- ఓ ఆర్ సి -పట్టాలు ఉన్నాయి, మిగులు భూమి 300 పై చిలుకు ఎకరాల- భూమిని వివిధ కారణాలతో నకిలీ పట్టాలు సృష్టించి- అధికార పార్టీలో ఉన్న బడా నాయకుల అండదండలతో భూకబ్జాకు తెర తీశారు. కొన్ని రోజుల నుండి 30/2 సర్వేనెంబర్ పత్రికల్లో సోషల్ మీడియాలో చక్కెరలు కొట్టగా జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ భూమి చుట్టూ జేసిబి లతో ట్రన్చ్ వేయించారు. అయినా శని ఆదివారాల్లో టెంట్లు వేసి ప్రభుత్వ భూములను విక్రయాలు జరుపుకున్న కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పట్టించుకోని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.

# విద్యారంగానికి మొండి చేయి

నంగునూర్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు,మంగళవారం నంగునూర్ మండల కేంద్రంలో సాదుల పవన్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, కేంద్రం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. విద్యను ప్రయోజనవంతంగా అభివృద్ధి చేస్తున్నామనే ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవా కేంద్ర విధానాలు విరుద్ధంగా ఉ న్నాయనీ, జీడీపీలో విద్య రంగానికి కేటాయింపు 6 శాతం ఉండాలి కానీ, బడ్జెట్లో కేవలం 2.8 శాతం మాత్రమే కేటాయించారని అని విమర్శించారు. 100 శాతం నాణ్యమైన పాఠశాల విద్య, సమ్మిళిత వృద్ధి అనే వాగ్దానం అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. అలాగే కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు పక్షపాతం చూపించింది. 8 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు



కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికీ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నోరు మెదప లేదన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు వరాలు కురిపిస్తూ, తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు మొండి చెయ్యి చూపించడం తీరని అన్యాయమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బడే.అశోక్, నవీన్, బొజ్జ గోపి, శ్రీధర్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల దాహార్తి తీర్చిన ఉపాధ్యాయుడు స్వంత ఖర్చులతో బోర్ వెల్ వేసి ఉదాహరణ కట్టుకున్న డ్రాయింగ్ మాస్టర్



గజ్వేల్ మేజర్ న్యూస్: విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి పాఠశాల ఉ పాధ్యాయుడు బోర్ వేయించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశాడు. గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటికి విద్యార్థులు ఇబ్బంది పడడం కు పాఠశాల పి ఈటి ఉపాధ్యాయుడు పాలమాకుల ప్రవీణ్ ను బాధించింది. విద్యార్థులు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందిని గుర్తించి తన సొంత ఖర్చులతో బోర్ వేయించడంతోపాటు మోటార్ బిగించి వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థుల సమస్యకు స్పందించి సొంత నిధులతో సమస్యను పరిష్కరించినందుకు ఉపాధ్యాయుడు ప్రవీణ్ ను పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ నీటి సౌకర్యాన్ని ఈనెల 5వ తేదీన ప్రారంభించి వినియోగంలోకి తీసుకురానున్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబన్నీ పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ మేజర్ న్యూస్ : మండలంలోని కోమటి బండ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉబ్బని స్వామి వయసు 40 అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పడం జరిగింది. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు పార్టీకి చేసిన సేవను గుర్తు చేయడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బారస మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు భాస్కర్ ప్రభాకర్ తుం నార్సింలు మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# శాంతినికేతన్ లో వసంత పంచమి వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయం ఉన్నత పాఠశాలలో వసంత పంచమి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలి పటేల్ ప్రభు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి జన్మ నక్షత్రాన వసంత పంచమి రోజు చదువుల తల్లి ఆశీస్సులు పొంది ఉత్తమ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ఎదగాలని కోరుకుంటూ... చదువు ఏదో ఉద్యోగం కొరకు డాక్టర్లు లాయరు ఇంజనీరు అని ఆలోచన లేకుండా ఉత్తమ పౌరునిగా ఎదగడానికి జ్ఞానం సంపాదించుకోవాలి, ఆ జ్ఞానంతో రాష్ట్ర, దేశ భవిష్యత్తుకు పునాదులు కావాలి అన్నారు. అలాంటి విద్యను అభ్యసించి కొన్ని రంగాల కే కాకుండా అన్ని రంగాల్లో కూడా ముందుకు సాగాలి ప్రతి రంగానికి ఒక ప్రత్యేకత ఉంటుంది అన్నారు. నేటి సమాజంలో ఇంజనీరింగ్ డాక్టర్ మాత్రమే చదువు అనుకుంటున్నారు కానీ అది కాదు వివిధ క్షేత్రాల్లో వివిధ ఉత్తమ సేవలందించడానికి జ్ఞానం సంపాదించాలని వసంత పంచమి రోజు మీ అందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏ రంగం కూడా తక్కువ అంచనా వేయకూడదు ప్రతి రంగంలో కూడా మనము దూసుకుపోవాలి అని విద్యార్థులకు తెలియజేస్తున్నా అని అన్నారు. లక్ష్మీ కొందరిదీ సరస్వతి అందరిదీ




అని నా నూడి ఉంది నిజానికి మనము ఎంత డబ్బు సంపాదించినా అది ఎప్పుడు మన దగ్గర ఉంటుందో లేదో తెలియదు కానీ సరస్వతి మాత్రం జీవితాంతం మనతోనే ఉంటుంది అన్న విషయాన్ని విద్యార్థులకు మరొకసారి గుర్తు చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఓబి వద్ద గుంతలు గుంతలు గా మారిన తారు రోడ్డు

### -రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు - ప్రతిరోజు ప్రమాదాలు, పట్టించుకోని అధికారులు

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన రాజీవ్ రహదారిపై కుకునూరుపల్లి ఆర్ఓబి పైన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు. సిరిసిల్లకు చెందిన బోల్లి రామకృష్ణ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై సిద్దిపేట నుండి హైదరాబాద్ వైపు వెళుతుండగా ఆర్ఓబీ (అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి)లో రాజీవ్ రహదారి గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డు పై వెళ్తున్నా ద్విచక్ర వాహనం ఉదయం ఏడు గంటలకు అదుపు తప్పి కింద పడడంతో చేయికి తీవ్ర గాయాలైయి అరచేతి వేళ్ళు తెగిపోవడంతో. అతన్ని చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గత అరెడు నెలల క్రితం వన్ సైడ్ నూతనంగా నిర్మించిన ఆర్ఓబీని ప్రారంభించిన కొద్ది రోజులకే తారు రోడ్డంతా లేచిపోయి గుంతలు గుంతలు గా మారి పోయింది. అంతేకాకుండా అక్కడ ఏర్పాటుచేసిన ఇనుప పట్టీలు బయటకు లేచి వాహనాలు వచ్చినప్పుడు పెద్ద శబ్దం రావడంతో పాటు వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది.అక్కడ ప్రతిరోజు ఒకరిద్దరికి ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు కానీ హెచ్ కె ఆర్ వాళ్ళు గానీ కాంట్రాక్టర్ కానీ ఎవరు పట్టించుకోకపోవడం



విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించుకొని గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేయించి ఇనుప పట్టీలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

### బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

దుబ్బాకఆర్సీ సూర్య మేజర్ న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల కు చెందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం రోజున దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల పరిధిలో హైమద్ నగర్ గ్రామానికి చెందిన షేక్ సఫియా కు 30000/వేల రూపాయలు.తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వెంకన్నగారి రాములమ్మ కు 60000/వేల రూపాయలు.అప్పాయిపల్లి గ్రామానికి చెందిన కాశబోయిన శేఖర్ కు 32500/ రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య,మండల అధ్యక్షుడు పడాల రాములు ఎస్సీ సెల్ మండల



అధ్యక్షుడు బండారు లాలు టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను తప్పు దారి పట్టించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## : పై అధికారులకు పిర్యాదు చేసిన బాధిత రైతులు



దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండలంలోని భూంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘానికి సంబంధించిన 22 మంది రైతులు. ఎం ఎన్ అర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా వ్యవసాయ పొలాల వద్ద కల్లాలు ఏర్పాటు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోగా వాటికి సాంక్షన్ రాలేదని చెప్పి.మమ్ములను తప్పు దారి పట్టించి. ఇతర రైతుల పొలాలలో పంట కల్లలు ఏర్పాటు చేసిన ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ఈ కాంట్రాక్ట్ పనులను తానే చేసుకోవడం జరిగిందన్నారు. విషయమై గ్రామపంచాయతీ వద్ద మాట్లాడగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బెదిరిస్తూ మంత్రికి చెప్తారా. సీఎంకు చెప్తారా. మీరుఎక్కడయినా చెప్పుకోండి అని అన్నారు. ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ దౌర్జన్యంగా దాడికి దిగడం జరిగిందన్నారు. ఈ విషయమై మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయంలో గణేష్ రెడ్డి. జైపాల్ రెడ్డి లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివారం రోజున ఎక్కడైతే మాకు ఏర్పాటు చేయాల్సిన కళల వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసి మాపైన బూతు మాటలు తిడుతూ దాడికి యత్నించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్య మంత్రి సహాయ నిధి



దుబ్బాకసూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామనికి చెందిన వతం రాజు కు19,000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి మంగళవారం రోజున దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి.ఉపాధ్యక్షులు కడుదురి నరేందర్ రెడ్డి.మండల జనరల్ సెక్రటరీ చర్లపల్లి బాల్ రెడ్డి బాదితునికి సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధిత కుటుంబాలకు తాను అండగా ఉన్నానంటూ ఒక అన్నగా ఒక తమ్మునిగా ఒక పెద్ద కొడుకుగా తన వంతు సహాయ సహకారాన్ని ముఖ్య మంత్రి సహాయ నిధి ఆ కుటుంబాలకు ఆసరా అవుతుందని ఆ కుటుంబాలకు కొంత మేర ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ మాజీ ఆత్మ కమిటీ సభ్యులు డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్ దుబ్బాక మున్సిపల్ 20 వార్డు ఇన్చార్జి ఐరేని సాయి తేజ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల లెక్చరర్ స్వాతికి డాక్టరేట్ పట్టా అభినందించిన కళాశాల సిబ్బంది

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (లెక్చరర్) వృక్షశాస్త్ర



సహాయ ప్రొఫెసర్ ఎస్.స్వాతి డాక్టరేట్ పట్టా పొందారు. రాజస్థాన్ రాష్ట్రం జుంజును ప్రాంతంలోని శ్రీ జగదీష్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాలా యూనివర్సిటీ వారి బయోడైవర్సిటీ ఆఫ్ సాక్రెడ్ గ్రూవ్స్ అండ్ ఇట్స్ సిగ్నిఫికేషన్స్ ఉమ్మడి మెదక్ జిల్లాలోని పవిత్ర వనాలపై పవిత్ర వనాల జీవవైవిధ్యం, దాని ప్రాముఖ్యత- తెలంగాణ లో ఒక అధ్యయనం అనే అంశంపై స్వాతి చేపట్టిన పరిశోధనలకు యూనివర్సిటీ వారు స్వాతికి డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే భవాని డాక్టరేట్ పట్టా పొందిన స్వాతిని చాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె. భవాని వైస్ ప్రిన్సిపల్ శ్యాం సుందర్ వెంకటేశ్వర్లు వెంకటరెడ్డి రఘునందన్ రెడ్డి నాగేశ్వర్ రావు సునీత డా.వి. వెంకటేష్ రాజశేఖర్ చందన అధ్యపకేతర బృందం రాజు సాయి కృష్ణ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### : తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



తూప్రాన్ మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన బాధితురాలు కర్రె అమూల్య కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సహకారంతో 21000 రూపాయల చెక్కు తాజా మాజీ ఉపసర్పంచ్ రాజంపేట పద్మ వెంకటేష్ చేతుల మీదుగా బాధితులకుఅందజేశారు ఈ కార్యక్రమంలో, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య, వంజరి కొండల్ టిఆర్ఎస్ నాయకులు రామా గౌడ్, రమేష్ గుప్తా,త్రినేష్ గౌడ్ ఒరేయ్ శ్రీనివాస్ యాదవ్, పంబల సంతు, దొడ్ల అశోక్, కొవ్వూరి వెంకటేష్, పంబాల భూమేష్, బసంపల్లి సుదర్శన్ గౌడ్,బానూరి నాగరాజు గౌడ్ కుంట లింగం పెద్దకొల ప్రశాంత్, పెద్దకొల ప్రవీణ్, జగదీష్, బలరాం అంజి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ రాంపూర్ గ్రామ యువ నాయకులు నెల్లి రాజు ముదిరాజ్ మరియు గ్రామము సంఘం అధ్యక్షులు మాజీ అధ్యక్షులు ఆకుల మధు. నాయకులు కొట్టాల మధు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించడం జరిగింది. రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని ముందు ఉంచాలని చేరిన నాయకులకు కాంగ్రెస్ పెద్దలు సూచించడం జరిగింది రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ముందు తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి మహేందర్ రెడ్డి దాకం యాదగిరి ప్రజా సంఘం నాయకులు కాశం శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం రెడ్డి. అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరెల్లి అనిల్ ఎల్లుగారి గారి శ్రీనివాస్ రెడ్డి. మాజీ సర్పంచ్ గడ్డమీద నర్సింలు సీనియర్ నాయకులు గడ్డమీద రాములు. జోగిపేట విట్టల్ గౌడ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు - చుక్క రాములు

- బడ్జెట్ లో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట
- తలసరి ఆదాయం పెంచే దిశ గా బడ్జెట్ లేదుద
- పార్టీ పిరాయింపుల విషయంలో స్పీకర్ రాజకీయ నిర్లక్షం తగదు
- విభజన చట్టం హామీల విషయంలో బీజేపీ ఎంపీల అశ్రద్ధ
- ఆరు గ్యారంటీల అమలుకు పోరాటాలు
- సిపిఎం రాష్ట్ర మహాసభలకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సిపిఎం రాష్ట్ర మహాసభలకు సహకరించి, విజయవంతం చేసిన ప్రజలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కేవల కిషన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అమలవుతున్న నయా ఉదారవాద విధానాల కొనసాగింపుగానే కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట వేశారని ఆన్నారు. క్రోని క్యాపిటలిజం కొద్దిమంది సంపన్నులే శతకోటీశ్వర్లు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచేందుకు బడ్జెట్లో ఎలాంటి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు లేవన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు 12 లక్షల వరకు ఆదాయ పన్ను వినయ ఇంప్ ఇవ్వడం వల్ల కొంత ప్రయోజనం చేకూరినప్పటికీ దానివల్ల కేంద్ర ప్రభుత్వానికి ఒక లక్ష కోట్ల ఆదాయం తగ్గనుందన్నారు. ఆ లోటు ఆదాయాన్ని కార్పొరేట్లకు పన్ను విధించడం ద్వారా సమకూర్చుకోవాల్సి ఉ ండగా కేంద్ర ప్రభుత్వం అలాంటి ప్రయత్నం ఏమి చేయలేదన్నారు ఫలితంగా సంక్షేమ పథకాలకు కోత విధించే దిశగా కేంద్రం అడుగులు వేస్తుందని వివరించారు ప్రపంచవ్యాప్తంగా చమురు మునిసరకు ధరలు 50% తగ్గినప్పటికీ దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు మాత్రం ఏ మాత్రం తగ్గకపోగా పైపెచ్చు పెంచుకుంటూ పోతున్నారన్నారు బడ్జెట్లో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గింపు గురించి ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం దేశ ప్రజలకు తీరని నష్టం చేకూరుస్తుందని అన్నారు కార్మికులకు 26వేల కనీస వేతనం గ్యారంటీ చేస్తే ప్రజల కొనుగోలు శక్తి పెరిగి మార్కెట్లో సరుకుల క్రయవిక్రయాలు పెరుగుతాయని తద్వారా ఆర్థిక సంక్షోభం అధిగమించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. జిడిపి శ్రామికుల శ్రమశక్తి బలమైన కారణమని ఆయన వివరించారు కార్మికుల రైతులు శ్రామికులు సంపదలను సృష్టిస్తుంటే టిడిపి పెరుగుతుందని అన్నారు. వారికి బడ్జెట్లో ఎలాంటి సంక్షేమానికి సంబంధించిన ప్రయోజనాలు చేకూర్చడానికి కేంద్రం ఇష్టపడలేదని గీయబెట్టారు.

**పార్టీ ప్రాయింపులపై స్పీకర్ నిర్లక్షం తగదు**

ప్రజా ప్రతినిధులు ఏ పార్టీపై గెలుస్తున్నారో ఏ పార్టీలో చేరిపోతున్నారు ప్రజలకు అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు టిఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు పలువురు కాంగ్రెస్లో చేరిపోయారని వారి పైన చర్యలు తీసుకునే విషయంలో స్పీకర్ రాజకీయ నిర్ణయాలకు తావివ్వడం వల్లనే తీవ్ర జాప్యం జరిగిందని అన్నారు. హైకోర్టు జోక్యం చేసుకొని స్పీకర్ను చర్యలు తీసుకోవాలని చెప్పినప్పటికీ పట్టించుకోలేదన్నారు సుప్రీంకోర్టు సైతం అదే విషయాన్ని ఇటీవల నొక్కి చెప్పిందని గుర్తు చేశారు రాష్ట్ర శాసనసభ స్పీకర్ తక్షణమే రాజ్యాంగపరమైన విధుల్ని నిర్వహించి పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని తెలిపారు.

**విభజన చట్టాల అమలులో బిజెపి ప్రజా ప్రతినిధుల వైఫల్యం**

తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ యువజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని చుక్కా రాములు విమర్శించారు రైల్వేలు కానీ ఇతర ప్రాజెక్టులో కేటాయింపు లేకపోవడం వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు విభజన చట్టంలో హామీలు ఇచ్చి 15ను గడుస్తున్నా వాటిని పూర్తిస్థాయి-ంలో అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వచ్చాయన్నారు. బిజెపికి రాజకీయ స్వార్థం తప్ప తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి ఇష్టం లేదని విమర్శించారు కాంగ్రెస్ బిజెపిలో పరస్పరం రాజకీయ విమర్శలకే పరిమితమై ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు.




**ఆరు గ్యారెంటీల అమలు కోసం పోరాటం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగారెంటీలను అమలు చేయకపోతే సిపిఐఎం బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. 6 గ్యారంటీతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ ఏడో గ్యారెంటీ అని చెప్పిన కాంగ్రెస్ ఏడాది పాలనలో అరకొర పథకాలను ప్రారంభించింది తప్ప వీటిని 100% పూర్తి చేసిన పరిస్థితి లేదన్నారు ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన చేస్తామని అధికారులకు వచ్చిన కాంగ్రెస్ అందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి గురవుతున్నారని పేర్కొన్నారు 50వ కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సిపిఐ ఎం బలమైన ప్రజా పోరాటాలు నిర్వహించాలని మహాసభల్లో కర్తవ్యం గా ఎంచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**మహాసభలను జయప్రదం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు**

సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో అత్యంత విజయవంతంగా జయప్రదం కావడానికి సహకరించిన కార్మికులు కర్షకులు రైతులు శ్రామిక ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు సుఖారాములు అన్నారు. మూడు నెలల పాటు కష్టపడి మహాసభల విజయవంతం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మికులు కార్యకర్తలు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన ప్రతినిధుల మహాసభలు ఒకరోజు జరిగిన బహిరంగ సభ ర్యాలీ అత్యంత జయప్రదంగా నిర్వహించిన ఆహ్వాన సంఘం కృషి అభినందనీయమన్నారు. వివిధ రూపాల్లో మహాసభలు జయప్రదం కోసం సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా 20 ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం అడివయ్యా, జిల్లా కార్యవర్గ సభ్యులు బీరం మల్లేశం, కే రాజయ్య, అతివేల మాణిక్, యం నరసింహులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన.. దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:అర్హులైన లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆదేశాల మేరకు దుబ్బాక మండల పరిధిలోని శిలాజి నగర్ గ్రామానికి చెందిన అజ్మీర జంకి.60,000/- వేల రూపాయలు గంభీర్ పూర్ గ్రామానికి చెందిన నీరుటి నరసవ్వ 12000/- వేల చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి. ఉపాధ్యక్షులు కదుదూరి నరేందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ ఐరేని సాయి తేజ గౌడ్ కిష్టమ్మ గారి శ్రీనివాస్ రెడ్డి ప్రసాద్ జింక కనకయ్య దేవా గౌడ్ రాంజీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డి,సి,ఎస్ ద్వారా ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ మంగళవారం డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా ఆన్లైన్లో పంటల వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 2024 2025 నుంచి రైతులు సాగుచేసిన పంట వివరాలు డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు చేపట్టడం జరిగిందన్నారు. రోజువారీగా మిగతా గ్రామాలలో ఆన్లైన్ వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు చేయడం ద్వారా పంటల కొనుగోలు విత్తనాలు ఎరువుల ప్రణాళికకు ఎంతో ఉ పయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, రైతు సింగారం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూతురు జన్మదినం సందర్భంగా

## పాఠశాలకు నోట్ బుక్స్ పంపిణీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని షాపూర్ గ్రామానికి చెందిన అంజి గారి కుమార్తె జన్మదిన వేడుకలు మంగళవారం నాడు జడ్పిహెచ్ఎస్ పాంపాడ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలను మరియు పెన్స్ పంపిణీ చేయడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అయినా అంబాజీరావు వినోద్ కుమార్ గణేష్ పాండు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తూప్రాన్‌లో ప్రాణాలు తీస్తున్న పర్మిట్ రూంలు

● వైన్ షాపుల దగ్గర తరచూ ప్రమాద ఘటనలు ● ప్రాణాలు పోతున్నా పట్టింపే లేదు ● నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగులు ● బార్లను తలపిస్తున్న పర్మిట్ రూంలు ● పర్మిట్ రూముల్లో తాగి చనిపోతున్న ఘటనలు ● - మామూళ్ల మత్తులో అబ్కారీ అధికారులు ● ధనార్జనే ధ్యేయంగా వైన్స్ వ్యాపారులు ● పర్మిట్ రూం మరణాలతో ఆందోళన చెందుతున్న ప్రజలు,



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని మద్యం షాపులను నిర్వహిస్తున్న వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసుకున్న పర్మిట్ రూములు మద్యం తాగేవారిపాలిట యమ పాశాలుగా మారుతున్నాయి. మందు తాగటానికి పర్మిట్ రూముల్లోకి వెళితే ప్రాణాలే పోతున్నాయి. తాజాగా ఆదివారం రాత్రి స్థానిక నర్సాపూర్ చౌరస్తా వద్ద ఉన్న వేంకటేశ్వర వైన్ షాపు వెనకాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన పర్మిట్ రూములో మద్యం తాగుతూ శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి పర్మిట్ రూములోనే చనిపోయాడు. ఇదివరకు కూడా ఈ పర్మిట్ రూములో ఇలాంటి ఘటనలు జరిగాయంటున్నారు. పోతరాజు పల్లి వద్ద ఉన్న వైన్స్ లో గత ఆర్నెల్ల క్రితం ఇలాగే మద్యం తాగుతూ పర్మిట్ రూములోనే ఓ వ్యక్తి చనిపోయాడు. అలాగే పెట్రోల్ బ్యాంకు వద్ద గల లిక్కర్ మార్ట్ వైన్స్ వద్ద కూడా ఓ వ్యక్తి మద్యం తాగి చనిపోయాడు. ఇలాంటి వరుస సంఘటన లు తూప్రాన్ పట్టణంలోని చోటు చేసుకుంటున్నాయి, మద్యం షాపుల వద్ద ఏర్పాటుచేసిన పర్మిట్ రూముల్లో తరచూ జరుగుతున్నా స్థానిక సంబంధిత అబ్కారీ అధికారులు గాని గట్టి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పైగా వైన్ షాపుల్లో మద్యం, రకరకాల బ్రాండ్లతో బీర్ల అమ్మకాలు జోరుగా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కల్తీ మద్యం వల్లనే మరణాలు జరుగుతున్నట్లు కూడా అరియోపణలువస్తున్నాయి. తరచూ తనిఖీలు చేయాల్సిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,మామూళ్ళకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి విషయాల్లో మద్యం వ్యాపారులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అంటున్నారు. ఇక్కడ పర్మిట్ రూములన్నీ నిబంధనలకు విరుద్ధంగా అబ్కారీ అధికారుల కనుసన్నల్లో నడుస్తున్నాయి. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం పర్మిట్ రూములంటే టేబుల్ల దగ్గర నిలబడి తాగి వెళ్లాలి, గంటల తరబడి కూర్చొని, రోజంతా అక్కడే ఉండి బాతాఖానీ కొడుతూ తాగడానికి వీలు లేదు. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన టేబుల్లు తప్ప కూర్చోవడానికి బెంచీలు అస్సలు ఉండొద్దు. కానీ దీనికి విరుద్ధంగా ఇక్కడ పర్మిట్ రూములు ఏర్పాటయ్యాయి. పర్మనెంటుగా బండలతో టేబుల్లు, బెంచీలు వేసి దర్జాగా అందులో కూర్చోబెట్టి మద్యం తావిస్తూ వ్యాపారులు తాగే వారి ప్రాణాలు తీస్తున్నారు. ఈ పర్మిట్ రూముల్లో సూచీ శుభ్రత కొరవడ్డాయి ఎక్కడ పడితే అక్కడ కాళీ సీసాలు, వాడిపారేసిన కాగితాలు,సిగరెట్ ముక్కలు,ప్లాస్టిక్ గ్లాసులతో కంపుకొడుతున్నాయి. అందులోనే మంది తాగిస్తూ వ్యాపారులు శుభ్రతను గాలికొదిలేసి జేబులు నింపుకుంటున్నారు. తాగి పడిపోయినా,నాసిరకం మంచుతో గంటల తరబడి పీకల దాకా తాగి ప్రాణాలు పోతున్నా వారికి పట్టింపు లేదు. మరోవైపు మద్యం షాపుల దగ్గర కల్తీ నూనెతో తయారు చేస్తున్న తినుబండారాలు, పాచిపోయిన,కుళ్లిపోయిన చికెన్,చేపలను తెచ్చి కల్తీ నూనెల్లో ఫ్రై చేసి కల్తీ ఆహార పదార్థాలను బహిరంగంగా అమ్ముతున్నారు. వాటిపై కూడా అధికారుల చర్యలు లేకుండా పోయాయి. నాసిరకం మద్యాన్ని అమ్ముతూ వైన్స్ వ్యాపారులు మద్యం తాగే వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. వచ్చే ఎండా కాలంలో నైతే మద్యం షాపుల్లో కొత్త కొత్త పేర్లతో బీర్లు దర్శనమిస్తాయి. కమీషన్లకు కక్కుర్తి పడి నాశిరకం బీర్లను అంటగట్టి పబ్బం గడుపుకుంటారు. మద్యం తాగే వారి ప్రాణాలంటే వ్యాపారులకు లెక్కలేదు. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న నాసిరకం మద్యం అమ్మకాలు. ఇల్లీగల్ గా నడిపిస్తున్న పర్మిట్ రూములు. కల్తీ అభర పదార్థాల అమ్మకాలపై పోలీసులు, అబ్కారీ, మరో వైపు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు,భయం లేకనే తూప్రాన్ డివిజన్ కేంద్రంలో మద్యం వ్యాపారులు యదేచ్చగా మద్యం దందాలు సాగిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రాణాంతక పర్మిట్ రూములపై, సిట్టింగులపై అబ్కారీ అధికారులు అసలు ఎందుకు చర్యలు తీసుకో లేకపోతున్నారో అర్థం కావడంలేదు. అయితే వ్యాపరులిచ్చే మామూల్లకు కక్కుర్తిపడి చర్యలు తీసుకోలేపోతున్నారని, షాపుల వద్ద ఏమి జరిగినా తెలిసి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, స్థానిక పోలీసులు సైతం అలాగే వ్య వహరిస్తున్నట్లుగా ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు, చర్యలతో మద్యం షాపుల దగ్గర జరుగుతున్న ఇల్లీగల్ వ్యవహారాలను కట్టడి చేయాలని, మద్యంతాగే వారి ఆరోగ్యాలకు, ప్రాణాలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.ఀ వివరణ కోరగాఎక్సైజ్ నర్సాపూర్ సిఐ పద్మ ఫోన్ చేయగా అందుబాటులో రాలేదు.

# ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగుపరచాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం మెదక్ మండలములో బాలానగర్ ఏరియా నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి షెడ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ఈ యూనిట్ పెట్టడం ద్వారా రైతుకు ఆర్థిక అభివృద్ధి చేకూరే లాభనష్టాలను, వ్యాపార లావాదేవీలను స్వయంగా బి వీణ మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి మొదటి దశలో ఉన్న షెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకుని యూనిట్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఒక కోటి రూపాయల వ్యయంతో ఈ యూనిట్ ప్రారంభించాల్సి ఉండగా. ఇందులో లబ్ధిదారిన వాటా 10 లక్షల కాగా, బ్యాంకు రుణం 40 లక్షలు ఉంటుందని చెప్పారు. యూనిట్ సబ్సిడీ 50 లక్షల లభిస్తుంది అన్నారు. 500 గొర్రెలు లేదా మేకలు 35 పొట్టేళ్లు లేదా మేక పోతులతో కూడిన బ్రీడింగ్ ఫారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వారికి 'నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్' ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించిందన్నారు. ఔత్సాహకులు. వీరు జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంలో అనుభవం కలిగి ఉండాలన్నారు. త్వరితగతిన యూనిట్ ప్రారంభించి ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ వెంకటయ్య, డాక్టర్లు లక్ష్మణ్, వినోద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్చల్ గ్రామంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్డులు వేయాలి



రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్. రాయికోడ్,గ్రామాల్లో పరిశుద్ధ పనులు ఎక్కడి అక్కడ నిలిచిపోయాయి అని బీఆర్ఎస్ యువనాయకుడు. పవన్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వనికి కోరుతున్నారు. గ్రామలలో సర్పంచ్ వ్యవస్థ లేక అధికారులకు అడిగేనాధుడే లేనట్లు ఉంది. గతంలో బిఆర్ఎస్. ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ లు కూడా నడవడం లేదని, గ్రామాల్లో పరిశుభ్రత అడుగంటి పోయింది. దాని ఫలితంగా ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో, పర్యటించి పరిశుద్ధ పనులు, మరియు వీధి ద్విపాలు కూడా రాత్రికి పడడం లేదు. రోడ్లు, మౌలిక వసతులు సంబందించిన పనులను పర్యవేక్షించాలని పవన్ కుమార్ కోరుతున్నారు. గ్రామంలో ఉన్న పెద్దమనుషులకు నడవడనికి కూడా చాలా ఇబ్బంది కరంగా ఉంది అని తెలియజేసారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పిన కూడా అధికారులు పట్టించుకోకుండా గ్రామాల్లో పర్యటించకపోవడం బాధాకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో పల్లెలు, గ్రామాల్లో రోడ్లు, పరిశుభ్రత బాగుండేది అని చెప్పారు. ఇప్పటికైన అధికారులు కళ్లు తెరిచి గ్రామాలలో పర్యటించి అన్ని రకాల పనులను వేగవంతం చేయాలని, గతంలో పెండింగ్ పనుల బిల్లులు చెల్లించి అభివృద్ధి వేగవంతం చేయాలనీ. రాయికోడ్ మండలం. బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ తెలియజేశారు.

# పంచముఖి ఆంజనేయ స్వామి పదో వార్షికోత్సవంలో
# పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : ఈరోజు భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీ కి శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి పదవ వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు. ఈ కార్యక్రమం లో కాలనీ కమిటీ సభ్యులు నందగోపాల్,మధుసూదన్ రెడ్డి,రాజీ రెడ్డి,శ్రీలత,రజిత,యూత్ నాయకులు సుధాకర్,వెంకట్ రెడ్డి,విజయ్,రాకేష్ పాల్గొన్నారు.

# జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ పుష్పా నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : జలమండలి మ్యానేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డి కలిసి రామచంద్రపురం డివిషన్లో ఉన్న అన్ని కాలనీ లలో ఉన్న డ్రైనేజీ సమస్యలు గురించి వివరించి,వినతపత్రం ఇచ్చిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .ఎండి గారి సానుకూలంగా స్పందించి త్వరలోనే మీరు ప్రతిపాదన చేసిన పనుల కొరకు నిధులు మంజూరు చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.

# సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి



మద్దూర్/మేజర్ న్యూస్ : జనగామ హనుకొండ సిద్దిపేట జిల్లాలలో రైతులు తీవ్ర వర్షాభావ పరిస్థితులను రైతులు ఎదుర్కొంటుండడంతో చెరువులను గోదావరి జలాలతో నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఇరిగేషన్ హన్మకొండ డి ఈ శ్రవణ్ కుమార్ అన్నారు. దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ పరిసర గ్రామాలలో ని చెరువులను మంగళవారం ఇరిగేషన్ అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఈ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జనగామ జిల్లాలోని గండిరామారం రిజర్వాయర్ వద్ద ప్రత్యేకంగా లెఫ్ట్ ను నిర్మించి పైప్లైన్ ద్వారా జనగామ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని చెరువులను నింపేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గండిరామారం రిజర్వాయర్ లిఫ్ట్ ద్వారా వచ్చే సాగునీరు తరిగొప్పుల మండలం అంక్షాపూర్ లోని వెంకట తడా బయ్యన్న చెరువులకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. బయన్న చెరువు సమీపంలో ఉన్న ఉమ్మడి కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొండాపూర్ గ్రామ రైతులు పరిసర గ్రామాల రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్ దేశ ఆర్థిక రంగాన్ని పెంపొందిచేలా ప్రవేశపెట్టింది

**- బడ్జెట్ లో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కీలకం - వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ - గజ్వేల్ పెండింగ్ పనుల సంగతి ఏమైంది.? మొదట పెండింగ్ పనులపై చర్చిద్దాం..! - కేవలం పైరవీలకే పరిమితమయ్యారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారు..?**



గజ్వేల్ మేజర్ న్యూస్: పట్టణం లోనిఅంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి మరియు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం.. బిజెపి గజ్వేల్ సీనియర్ నాయకులు జస్వంత్ రెడ్డి గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ గార్లు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ పై చర్చకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి గారు,బండి సంజయ్ గారు మరియు స్థానిక పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు గార్లు అవసరం లేదని,పార్టీ కార్యకర్తలుగా బడ్జెట్ లో ప్రతీ అంశంపై మేము క్లారిటీ ఇస్తామని,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి గారు సిద్ధమా..? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ దేశ ప్రయోజనాలు, అన్నివర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం రూపొందిస్తారని అన్నారు. 2025 బడ్జెట్ ముఖ్యంగా దేశ వ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం,వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో రక్షణ రంగం,విద్యుత్ రంగం,పరిశ్రమల ఉత్పత్తి,దేశ ఆర్థిక రంగాలను పెంపొందించే విధంగా ఉందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని పెంచనున్నామని, ప్రస్తుతం ₹3 లక్షలుగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డు(%ఖజజ%) పరిమితిని ₹5 లక్షలకు పెంచనున్నామని, కిసాన్ క్రెడిట్ ద్వారా 7 కోట్ల మందికి పైగా రైతులు సులభంగా రుణాలు పొందగలుగుతారని అన్నారు. అదేవిదంగా 2025 సంవత్సరంలో ₹75 వేల స్టాండర్డ్ డిడక్షన్ తో కలిపి ₹12.75 లక్షల వరకు పన్ను లేకుండా మోడీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలకు మద్దతుగా గా నిలుస్తుందని అన్నారు.

రైతుల కోసం ప్రధానమంత్రి ధన ధాన్య యోజనను ప్రారంభించనున్నామని,ఈ కార్యక్రమం కింద దేశంలోని 1.7 కోట్లకు పైగా రైతులకు మద్దతు లభిస్తుందని, వ్యవసాయ ఉత్పత్తి తక్కువగా ఉన్న 100 జిల్లాలను ఈ కార్యక్రమంలో భాగం చేయనున్నామని, గ్రామీణ ప్రాంతాల శ్రేయస్సు కోసం రాష్ట్రాలతో కలిసి విధానాలను రూపొందిస్తామని అన్నారు. మోడీ గారి ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని,ముఖ్యంగా యువతకు మహిళలకు రైతులకు లాభం చేకూరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి గారు గజ్వేల్ పట్టణంలో పెండింగ్లో ఉన్న పనుల సంగతి ఏమైందని అని అన్నారు. గజ్వేల్ లో ప్రజాధనంతో నిర్మించిన ఎన్నో అభివృద్ధి పనులు ఆగి ఉన్నాయి వాటి గురించి ఎప్పుడైనా ఏ మంత్రి దగ్గరికైనా మీరు వెళ్లారా మీ పైరవీలకు తప్ప గజ్వేల్ అభివృద్ధిపై మీకు చిత్తశుద్ధి లేదు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేంద్ర బడ్జెట్ ను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాం రెడ్డి, కుడిక్యాల రాములు, రామచందర్ రెడ్డి, చేప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, మద్దూరి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్,మైస విజయ్, బార్ అరవింద్, ఐల మహేందర్, మంద వెంకట్, వడ్డేపల్లి ప్రసాద్, కొన్ని రాజశేఖర్ రెడ్డి, ఇటిక్యాల భాస్కర్, లక్ష్మారెడ్డి, దువ్వల రాజు, మెతుకు కర్ణాకర్, సంగం కర్ణాకర్, గణేష్, తలారి రాజు, చేన్నోజి నీరజ, మంతురి మమత, చింత సరిత, దుబ్బకుంట భక్త మాల, బైరి రవి, గడియారం రాజేశ్వర్, సందరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం నూతన సి సి రోడ్డును ద పగలగొట్టడంకు వచ్చిన జేసీబి

## -అడ్డుకున్న కాలనీ వాసులు




జిన్నారం మేజర్ న్యూస్:మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం నూతన సి సి రోడ్డు ను తవ్వేందుకు వచ్చిన జేసీబి ని కాలనీ వాసులు అడ్డుకున్నారు.మంగళవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని అయిదవ వార్డు ఐడిఎ కాలనీ లో ఇటీవల నూతన సి సి రోడ్డు నిర్మించారు.మిషన్ భగీరథ పేరు తో జేసీబి వచ్చి రోడ్డు ను తవ్వేందుకు ప్రయత్నం చేయగా కాలనీ వాసులు అడ్డుకున్నారు.దీంతో జేసిబి వెనుదిరిగి పోయింది.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్లు పేరు తో ఎక్కడ పడితే అక్కడ తవ్వి వదిలి వేస్తుండటంతో ప్రమాదాలు సైతం జరిగాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు నూతన సిసి రోడ్డు వేయకముందు మిషన్ భగీరథ పైప్ లైన్ ముందే వేసి ఉంటే ఈ రోజు ఈ నూతన సీసీ రోడ్డు పగలగొట్టే పరిస్థితి వచ్చేది కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ముందు ప్రణాళిక లేకపోవడం వాళ్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇక మీదట నూతన సి సి రోడ్డు ను తవ్వేందుకు వస్తే చూస్తూ ఊరుకోం అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

**తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని వారన్నారు**
**మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యం : ఇన్స్పెక్టర్ సైదా**



గజ్వేల్ మేజర్ న్యూస్ : రిమ్మనగూడ జిల్లా పరిషత్ హై స్కూల్లి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుపై దృష్టి పెట్టి 10 జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు డిపార్ట్మెంట్ తరపున ఘనంగా సన్మానించి రివార్డు అందజేస్తామని తెలిపారు. మరియు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాజు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ పై రాజకీయ పార్టీల

## నాయకులకు అవగాహన



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఓటర్ లిస్ట్ పై మంగళవారం పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా అవగాహన సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా నూతన ఓటరు లిస్ట్ పై నాయకులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు రాయిని మధు.. నారా గౌడ్ ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. దాచ సంగమేశ్వర్.. తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శ్రమజీవులకు అండ ఏఐటీయూసీ జెండా



కోహెడ మేజర్ న్యూస్:మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో మంగళవారం రోజున హమాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల మహేందర్ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్ కార్మికులకు హమలి సంఘం సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ.కార్మికులకు శ్రమజీవులకు అండ ఏఐటీయూసీ జెండా అని 1920 అక్టోబర్ 31న పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ముంబై నగరంలో భారత జాతీయ ఉద్యమ నాయకులైన లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఏర్పడిందని వారన్నారు.ఈ యొక్క ఉద్యమంలో అప్పటి జాతీయ అధ్యక్షులుగా జవహర్లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్ లాంటి ఎందరో మహానుభావులు ఏఐటీయూసీ కి నాయకత్వం వహించారు ఏఐటీయూసీ స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించింది అని అన్నారు.భారతదేశ స్వతంత్ర పొందిన 1947 నుండి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేపట్టి కార్మికుల హక్కుల కొరకు సామాజిక భద్రత కోసం అనేక చట్టాలను సాధించడంలో ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు అమెరికా లోని చీకాగో నగరంలో ఎనమిది గంటల పనిదినం కోసం పోరాటం చేస్తున్న కార్మికుల ను పెట్టుబడిదారీ దారులు సంపన్న వర్గాలు చిత్రహింసలకు గురి చేసి కాల్పులు జరిపారు కాల్పుల్లో వీరమరణం చెందిన కార్మికుల రక్తం తో ఏర్పడిన జెండానే ఎర్రజెండా అని దాని స్ఫూర్తితో ఏర్పడినదే మే డే అని అన్నారు ఏన్నో పోరాటాలు చేసి సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కొడులుగా విభజించి కార్మికులకు తిరని అన్యాయం చేస్తున్నదని గ్రామాల్లోని ఐకేపి సెంటర్లు ప్రభుత్వ ఆధీనంలో నడుస్తుంది కానీ అందులో పనిచేసే హమలి కార్మికులకు మాత్రం ఎలాంటి రక్షణ లేదని ఐకేపి సెంటర్లో పనిచేయు సందర్భంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు పట్టించుకోవడం లేదని కార్మికులకు ప్రమాదం జరిగితే ఐకెపి సెంటర్ నడిపే వారు బాద్యత వహించి కార్మికున్ని ఆదుకోవాలని అన్నారు అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని ఐకెపి సెంటర్లలో గోదాములు ఏర్పాటు చేయాలని హమలి కార్మికులకు విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నాగు మల్లయ్య, వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్,మాజీ ఏఎంసి డైరెక్టర్ చిట్యాల సుమన్,రైతులు నాగు రవీందర్,అంజయ్య,ఐలయ్య,మల్లయ్య,నాగు శ్రీనివాస్,సోమ మల్లయ్య,హమాలి కార్మికులు చిట్యాల రాజమల్లయ్య,మల్లయ్య,శంకర్, సంపత్,రవీందర్,శంకర్,పర్షరాములు,సతీష్,రమేష్,రాజు,రమేష్,సతీష్,శాతవేణి రామస్వామి,గొల్లెన రాజు,నాగు సంజీవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ ఘరానా మోసగాళ్లు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా స్ పి ఉదయ్ కుమార్ రెడ్డి ఐ పి ఎస్ ఆదేశానుసారం, డి ఎస్ పి మెదక్ నేతృత్వములో, సి ఐ మెదక్ రూరల్, సి ఐ హవేలీ ఘనపూర్ మరియు సిబ్బంది పి సి టీ. రమేష్ బి. కుమార్, న్. జయానంద్ మరియు మ్ డి. గౌస్ లతో నిన్న తేదీ: 03.02.2025 సాయంత్రం అందాజ 06:00 గంటల సమయంలో ఔరంగాబాద్ శివారులోని తీన్ నెంబర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా, అనుమానస్పదముగా వెళ్తున్న యూనికాన్ బైక్ టీ ఎస్ 35 2215 గల దానిని ఆపుటకు ప్రయత్నం చేయగా, వారు తప్పించుకొని పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని హవేలి ఘనాపూర్ పి. యస్ తీసుకొని వచ్చి విచారించగా, వారు చేసిన నేరాలు ఒప్పుకున్నారు.

**నిందితుల వివరాలు**

ఎ 1: మహమ్మద్ అబ్దుల్ ఖాదీర్

ఎ 2: మహమ్మద్ అబ్దుల్ షఫీ

పై ఇద్దరు వ్యక్తులు జల్సాలకు మరియు బెట్టింగులకు అలవాటు పడి డబ్బులను సంపాదించి అవసరాలను తీర్చుకోడానికి తమ స్నేహితుడైన మహమ్మద్ హఫీజ్ వద్ద నుండి యూనికార్న్ బైక్ నెంబర్ టీ జి 35 2215 ను తీసుకొని ఇద్దరం హెల్మెట్లను పెట్టుకొని పలు ప్రదేశాలలో చైన్ స్నాచింగ్ చేసినారు.

**దొంగతనాలు చేయుపద్ధతి:** చిరునామా అడుగు నెపం తో ద్విచక్ర వాహనాలను ఆపడం, వారు చిరునామా చెపుతుండగా చైన్ స్టాట్చింగ్ చేయడం.

**కేసుల వివరాలు**

తేదీ 06.11.2024 నాడు సాయంత్రం అందాజ 05:00 గంటల సమయంలో హావేలీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముత్తాయికోట గ్రామ శివారులో ఒక టీ వీ స్ ఎక్సెల్ పై మగ, ఆడ మనిషి వెళ్లుచుండగా, వెనుకల కూర్చున్న ఆడ మనిషిని ముత్తాయికోట కల్లు దుకాణం అడ్రస్ అడుగు నెపంతో ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తల తాడుని లాక్కొని పారిపోయినారు

తేదీ 21.12.2024 నాడు అందజ సాయంత్రం 05:20 గంటల సమయం లో హవేలి ఘనపూర్ మండలం లో జక్కన్నపేట శివారు లో ఒక టీవి ఎస్ ఎక్సల్ పై మగ, ఆడ మనిషి వెళ్లుచుండగా, వెనుకల కూర్చున్న ఆడ మనిషిని సుల్తాన్ పూర్ అడ్రస్ అడుగు నెపంతో ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తల తాడుని లాక్కొని పారిపోయినారు.

తేదీ 04.01.2025 నాడు అందజ సాయంత్రం 05:30 గంటల సమయంలో హవేలి ఘనపూర్ మండలం లోని బూర్గుపల్లి శివారు లో ఒక టీవీస్ ఎస్కల్ పై మగ, ఆడ మనిషి వెళ్లుచుండగా, వెనుకల కూర్చున్న ఆడ మనిషిని సుల్తాన్ పూర్ అడ్రస్ అడుగు నెపంతో ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తల తాడుని లాక్కొని పారిపోయినారు,

తేదీ 06.01.2025 నాడు హైదరాబాద్ లోని వాల్యూ గోల్డ్ లో అమ్మి 1,94,130/- రూపాయలు రాగా, అట్టి డబ్బులను ఇద్దరు చెరిసగం పంచుకున్నారు.

తేదీ: 16.01.2025 నాడు అందజ మద్యాహ్నం 12:00 గంటల సమయంలో దోమకొండ మండలం లోని సీతారాంపూర్ లో ఒక ఆడ మనిషి నడుచుకుంటూ వెళుతుంటే ఆమెను వెనకాల నుండి ఫాలో అయ్యి ఆమె మెడలోని బంగారు పుస్తల తాడుని లాక్కొడానికి ప్రయత్నించగా ఆమె గట్టిగా అరవగా భయపడి బంగారు చైన్ ను అక్కడే వదిలేసి అక్కడినుండి పారిపోయినారు.

తేదీ 16.01.2025 నాడు అందజ మద్యాహ్నం 02:00 గంటల సమయం లో కామారెడ్డి నుండి ఆరుగొండ వైపు వస్తుండగా దారిలో ఒక ఆటోలో ప్రయాణిస్తున్న ఆడ మనిషి మెడలో బంగారు చైను లాక్కొడానికి ప్రయత్నించగా అట్టి చైన్ తిరిగి ఆమె ఒడిలో పడి ఆమె గట్టిగా అరవగా వారు భయపడి చైన్ ను అక్కడే వదిలేసి అక్కడినుండి కామారెడ్డి వైపు పారిపోయినారు,

తేదీ 16.01.2025 నాడు అందాజ సాయంత్రం 04:30 గంటల సమయం లో బిక్కనూర్ మండలంలోని జంగంపల్లి శివారులో ఒక మోటార్ సైకిల్ పై గల మగ, ఆడ మనిషి వెళుతుంటే బసన్నపల్లి అడ్రస్ అడుగు నెపంతో వారిని ఆపి, ఆడ మనిషి మెడలోని 3 తులాల బంగారు పుస్తల తాడుని లాక్కొని, మరుసటి రోజు తేదీ 17.01.2025 నాడు అట్టి పుస్తలు తాడును హైదరాబాద్ లోని వాల్యూ గోల్డ్ లో అమ్మి 2,08,293/- రూపాయలు రాగా అట్టి డబ్బులను ఇద్దరు చెరిసగం పంచుకున్నారు. మొత్తం కేసులు06 ఇట్టి వివరాలు మెదక్ జిల్లా పోలీస్ ఉన్నత అధికారులు వివరాలు తెలిపారు.

## పురపాలికలో స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం
### : పుర కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాకసూర్య మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పుర కమిషనర్ ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం పురపాలికలోని ఎఫ్ఎస్టిపి నర్సరీ చేరువాపూర్ లోని పట్టణ ప్రకృతి వనంతో పాటు అక్కడ చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం పుర కార్యాలయంలో మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.నూతనంగా స్వయం సహాయక సంఘాల గ్రూపుల ఏర్పాటుతోపాటు స్వయం సహాయక మహిళ గ్రూపులకు తొమ్మిది కోట్ల రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు నర్సరీలను నిర్వహించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ పురపాలక ఏ ఈ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మెప్మా సీవో రేణుక పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ మహాపడిపూజ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అభిలాష్ స్వామి నివాసంలో మంగళవారం శివ మహాపడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు భాస్కర్, సంగమేశ్వర్ తదితరుల అధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ప్రత్యేకంగా అలకంరించిన పడికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివభక్తులు నిర్వహించిన భజనలు, కీర్తనలు అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలను అందజేశారు.

## దళితులమనే వివక్షతోనే మహిళా సంఘం నుండి తొలగించారు : గ్రూపు సభ్యురాలు కొలిచెలిమే దుర్గ

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి మహిళా సంఘం గ్రూపులో ఉన్న తనను ఏ హక్కుతో తొలగించారని గ్రూపు సంఘం సభ్యురాలు దుర్గ ప్రశ్నించారు. శ్రీనిధి ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రూ. లక్ష రూపాయలు లోన్ అడిగినందుకు దళితులమనే అనే వివక్షతోనే తనను అన్యాయంగా, అధికారంగా ఓ తీర్మాణాన్ని రాసి తనను తొలగి వస్తున్నట్లు ప్రకటించారని, రుణం అడగడమే తన తప్పా అని ప్రశ్నించారు. నన్ను తొలగించడం ఇల్లీగల్ చర్య అని, ఇదే విషయమై మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దాతర్ పల్లి గ్రామానికి చెందిన సామాజిక, సాంఘీక సంక్షేమ సంఘం నాయకుడు కొలిచెల్మె లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం తో పని చేయించుకోవడం మన హక్కని, అడుక్కోవాల్సిన అవసరం లేదని తెలిపారు. దీనిపై ఎంతటి న్యాయ పోరాటానికైనా దిగుతామని హెచ్చరించారు. ఇదే విషయమై మెదక్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో, కోర్టు కు సైతం వెళ్ళి, న్యాయ పోరాటం చేస్తానని, గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన అవకతవకలను బహిర్గతం చేస్తానన్నారు. ఇదే విషయమై ..ఐకేపీ రుక్మిణి వివరణ కోరగా గ్రూపులో కొత్తగా చేరింది కానీ నెలరోజులు కూడా కాలేదు అమౌంట్ ఇంతవరకు కట్టలేదు కట్టకుండా లక్ష రూపాయలు లోన్ కావాలని అడగడంతో ఆరు నెలల లోపు ఇస్తామని చెప్పాము చెప్పాం.

## శ్రీ రేణుక ఎల్లమ్మ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఆవుల రాజారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారంమండలంలో ని కొంగోడు పెద్దమ్మ తల్లిని దర్శనం మరియు పోతంశెట్టిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక మాత ఆలయాన్ని దర్శించుకున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ మైనార్టీ సెల్ కార్యదర్శి హకీమ్ కొల్చారం మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ అక్కడ ముదిరాజ్ సంఘం పెద్దలు గంప లక్ష్మయ్య ఆధ్వర్యంలో వచ్చిన పెద్దలకు చాలుతో సన్మానించడం జరిగింది . ఫోటోషెడ్పల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొమ్ముల రాజ గౌడ్ శాల్వాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలు మరియు రేణుక మాత దీవెనలు అందరికీ ఎల్లప్పుడూ ఉ ండి గ్రామ ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మారేళ్ల అనిల్ మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గడ్డమీది నర్సింలు. కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్ కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీద రాములు స్వామి గౌడ సంఘం నాయకులు అంజా గౌడ్. జోగిపేట విట్టల్ గౌడ్ ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కొప్పుల యేసు రాజు మహేందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రియా జాలి న్ ఎస్ యు ఐ అధ్యక్షులు హరీష్ వర్ధన్ . చిన్నగంపూరు మాజీ సర్పంచ్ లక్ష్మీపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణుక మాత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: స్థానిక సరస్వతీ శిశు మందిర్ శంకరంపేట పాఠశాల యందు రథసప్తమి పురస్కరించుకొని విద్యార్థులు ఆచార్యులు సూర్య నమస్కారాలు చేయించడ0 జరిగినది. అందరూ కలిసి 5797 సూర్య నమస్కారాలు చేయడం జరిగింది. ఇందులో బాలుర భాగం ప్రథమ ఈరం అభిలాష్ 293, ద్వితీయ కోనం కాశీనాథ్ 263, బాలికల విభాగం నవ్యశ్రీ 271, భవ్య 260 చేయడం జరిగినది వీరికి మండల విద్యాశాఖ అధికారి డి .వెంకటేశం గారు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్ ఉపాధ్యక్షులు డాక్టర్ రాఘువులు పూర్వ విద్యార్థి మోహన్ లాల్ మరియు ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధరణి, మీ సేవలో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

◆ హెచ్ఎండిఏ పరిధిలో 675 చెరువుల మ్యాపులు సిద్ధం చేయాలి. ◆ ఫిర్యాదులు రాకుండా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ధరణి, మీసేవ లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అనే జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డు అధికారుల తో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికారులు ప్రజలకు అందుబాటులో వుండాలి , ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని , ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు తన వద్దకు రాకూడదని అన్నారు. అధికారుల పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క అధికారి పని తీరు ఫీడ్బ్యాక్ తన వద్ద ఉన్నట్లు తెలిపారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి ఆర్డీవో స్థాయిలో పూర్తిగా పరిశీలించిన తరువాత నే కలెక్టరేట్ కు పంపించాలి. రెవెన్యూ అధికారులతో, మీసేవ సంబంధిచిన ఆన్లైన్ సమస్యలపై ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలు , పెండింగ్ వివరాలు ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. , మీసేవ దరఖాస్తులు, కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అలసత్వం వహించకుండా నిర్ణీత వ్యవధిలో అందించాలని ఆదేశించారు .చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ , రెవెన్యూ ,సర్వే ల్యాండ్ రికార్డు అధికారులను ఆదేశించారు . హెచ్ఎండిఏ పరిధిలో 675 చెరువుల కు సంబంధించిన డిజిటల మ్యాపులు సిద్ధం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్ , మాధురి , ఏ డి సర్వే ల్యాండ్ అధికారి అవినాష్ నాయక్ , ఆర్డీఓ రవీంధర్ రెడ్డి , ఈ ఈ ఇరిగేషన్, తహసీల్దార్లు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.



## బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి ...

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ పత్రిక సమావేశానికి ముఖ్య అతిథితులుగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశపాండే హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సి. అంజిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీలు ఓదేల మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు ఓదెల రాజేశ్వరి, మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కే.శ్రీనివాస్, సుధాకర్ దర్జీ, కోవూరు సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, వుశన్న గారి శ్రీశైలం, గొర్లిల శివలింగం, భవాని ప్రసాద్ యాదవ్, మోహన్ రెడ్డి,హరీష్,శ్రీకాంత్, భరత్, కాశీనాథ్, ప్రసాద్, సుభాష్, మధు,శ్రీకాంత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా సమస్యలు అధిగమించాలి - మామిళ్ళ నాగభూషణం

-నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం -రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులు సత్తా చాటాలి -పుల్కల్ గ్రామ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నాయీ బ్రాహ్మణులు సమస్యలను అధిగమించేందుకు ఐక్యతను చాటాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం పిలుపునిచ్చారు. పుల్కల్ మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పుల్కల్ గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం నాయి, ఉపాధ్యక్షులు వీరన్న నాయి, ప్రధాన కార్యదర్శి రాజారామ్ నాయి, కోశాధికారి సత్తయలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని అన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులు సత్తా చాటాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పుల్కల్ మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాజు, అధ్యక్షులు హరీష్ కుమార్ నాయి, ఉపాధ్యక్షులు ప్రవీణ్, శంకర్, కోశాధికారి రాజు, రాజు, శేఖర్, పుల్కల్ గామా నూతనంగా కం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు నర్సింలు నాయి, అధ్యక్షులు ఆంజనేయులు నాయి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయి, ప్రధాన కార్యదర్శి వెంకటేశం నాయి, కోశాధికారి రమేష్ నాయి, ప్రచార కార్యదర్శి కృష్ణ నాయి, సంయుక్త కార్యదర్శి రవీందర్ నాయి, ముఖ్య సలహాదారులు సాయికుమార్, శ్రీకాంత్, బక్కప్ప, సంగమేశ్వర్, హరీష్, దత్తు, శ్రీకాంత్, మల్లేశం, రాజు, రాములు, భాస్కర్, బక్కప్ప, సంఘ సభ్యులు ఎన్నికయ్యారు.

## తీన్మార్ మల్లన్నను బర్తరఫ్ చేయాలి

-రెడ్డి జేఏసీ మండలాధ్యక్షుడు తిరుపతి రెడ్డి
-ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి జేఏసీ వినతిపత్రం



బెజ్జంకి,సూర్యన్యూస్: వరంగల్ పట్టణంలో నిర్వహించిన బీసీ యుద్ధభేరి సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్సీగా ప్రాధాన్యత కల్పించిన రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం మల్లన్నను వెంటనే భర్తరఫ్ చేయాలని రెడ్డి జేఏసీ మండలాధ్యక్షుడు ముక్కీస తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి రెడ్డి జేఏసీ అధ్వర్యంలో వినతిపత్రమందజేశారు. అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడారు.రెడ్డి సామాజిక వర్గం సమాజంలోని అన్ని కులాల ప్రజలతో సమన్వయం చేసుకుంటూ జీవనం సాగిస్తారని.తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టి మల్లన్న ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బీసీ సామాజిక వర్గాల సమన్యాయానికి తీన్మార్ మల్లన్న న్యాయబద్ధమైన పోరాటాలను స్వాగతిస్తూనే ఇతర కూలాలపై వాఖ్యలు చేయ్యోద్దని హెచ్చరించారు.జేఏసీ నాయకులు నారెడ్డి సుదర్శన్ రెడ్డి,చెన్నాడి సుధాకర్ రెడ్డి,పుర్మ సుధీర్ రెడ్డి,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,కవ్వ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సప్లమెంటరీ ఓటర్ జాబితా పై చర్చించిన ఎంపీడీవో తూప్రాన్ ఎంపీడీవో కె.శేషాద్రి

తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే శేషాద్రి ఆర్



ఆధ్వర్యంలో సప్లమెంటరీ ఓటర్ జాబితా పై రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోబర్ నుండి అక్టోబర్ నుండి డిసెంబర్ 31 వ తేదీ వరకు ఓటరు జాబితాలో నమోదైన నూతన ఓటర్ల జాబితాపై చర్చించినట్లు తెలిపారు. నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్ల జాబితాలో వారి వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో ముంచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పై పలు రాజకీయ పార్టీ నాయకులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఓటరు జాబితాలో మండలంలోని అన్ని గ్రామాల వారిగా మార్పులు,చేర్పులు జరిగిన ఓటర్ల వివరాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి,టీడీపీ,తదితర రాజకీయ పార్టీల నుంచి ప్రతినిధులు హాజరైనట్లు ఎంపీడీవో కే శేషాద్రి తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో సంతోష్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

కొండపాక మేజర్ న్యూస్: పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న



బియ్యాన్ని కొందరు దళారులు పేద ప్రజలను మోసం చేసి ఇతరులకు అమ్మడానికి నిల్వ ఉంచిన బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు మండల పరిధిలోని సిరిసినగండ్ల గ్రామంలో గ్రామానికి చెందిన వెలిశాల శ్రీనివాస్ అక్రమంగా నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని తన వ్యవసాయ భాగి వద్ద నిలువ ఉంచినట్లు పోలీసులకు నమ్మదగ్గ సమాచారంతో అక్కడికి చేరుకొని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఎంప్లాయిమెంట్ స్కిల్ ట్రైనింగ్ ముగింపు

◆ - ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు సర్టిఫికెట్స్ అందజేత



గజ్వేల్ మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఏడు రోజులు ఎంప్లాయిమెంట్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ శోభారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థినిలకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం లో ప్రధానంగా ఉద్యోగ అవకాశాలకు అవసరమైన ఈ శిక్షణలో విద్యార్థినీలకు వెర్బల్, నాన్ వెర్బల్, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్, స్ట్రెస్ మేనేజ్మెంట్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ప్రోడక్టివిటీ టూల్స్, మాక్ ఇంటర్వ్యూస్ నిర్వహించామని తెలిపారు. మంగళవారం ఏడవ రోజు ముగింపు సమావేశం నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, కోఆర్డినేటర్ డాక్టర్ పి జయరాజు, డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ కే సరోజ, అర్చన, అన్వర్, మ్యాజిక్ బస్సు, రిలయన్స్ ఇండియా ఫౌండేషన్ ట్రైనర్స్ పి రోహిణి ప్రతాప్ సింగ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.